ప్రజాపక్షం
PRAJAPAKSHAM
స్తంభాద్రి భద్రాద్రి
మంగళవారం | 30 | ఏప్రిల్ | 2024
పేజీలు 8

## ముగిసిన ఉపసంహరణ గడువు



-ఖమ్మం బరిలో 35 మంది
-నామినేషన్లు ఉపసంహరించుకున్న ఆరుగురు అభ్యర్థులు

వివరాలు.. 2 లో

# గోదావరి నీటిని తరలించే యత్నంలో బిజెపి



-ఎన్‌టిఆర్ సంక్షేమం ఓ చరిత్ర
-చేతకాని, చేవలేని కాంగ్రెస్‌తో రాష్ట్రానికి నష్టం
-ఖమ్మం సభలో కేసిఆర్



**ప్రజాపక్షం/ఖమ్మం :** బిజెపికి ఓటేస్తే గోదావరి జలాలను ఇతర రాష్ట్రాలకు తరలించే ప్రమాదం ఉందని అందుకే బిజెపికి ఓటేయకుండా గోదాట్లో కలపాలని మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధ్యక్షులు కె. చంద్రశేఖర్‌రావు పిలుపునిచ్చారు. బిజెపికి చెందిన మంత్రి ఉన్నా రాష్ట్రానికి ఉపయోగం లేదని ఇప్పటికే దేశాన్ని బిజెపి ఆగం చేసిందని ఆయన తెలిపారు. ఇచ్చంపల్లి నుంచి నీటిని తీసుకెళ్తామని మోడీ అంటుంటే కాంగ్రెస్ మౌనం వహిస్తుందని ఆయన

మిగతా 2లో..

## కలిసి పని చేద్దాం..
## రికార్డు మెజార్టీతో గెలిపిద్దాం

-కేసిఆర్ అబద్దాలు చెబుతుండు
-ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క



8 లో

## కాంగ్రెస్ పాలన
# కుంభకోణాలమయం



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** దేశంలో సాగిన కాంగ్రెస్ పాలన అంతా కుంభ కోణాల మయం అని, పేదల్ల బిజేపి పాలనలో దేశం గణనీయంగా ముందుకు సాగుతోందని బిజేపి జాతీయ అధ్యక్షులు జేసి నడ్డా అన్నారు. సోమవారం కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో జరిగిన ఎన్నికల బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ

మిగతా 2లో..

- బిజెపితోనే సమగ్రాభివృద్ధి
- బిజేపి జాతీయ అధ్యక్షులు జెపి నడ్డా
- జనం లేక కషాయం సభ వెలవెల
- కెమెరాలు, ఫోన్లు లాక్కోవడంతో రభస

# గోదావరి నీటిని తరలించే యత్నంలో బిజెపి






(మొదటిపేజీ తరువాయి)
ఆరోపించారు. బిజెపి 400 స్థానాలంటూ బాకా ఊదుతుందని కానీ 200లకు మించి రావని సంకీర్ణం తప్పదన్నారు. సోమవారం ఖమ్మం నగరంలోని జెడ్పి సెంటర్‌లో ఏర్పాటు చేసిన సభలో కేసిఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్, బిజెపి రాష్ట్రంలోని సమస్యల పరిష్కారానికి ఏమాత్రం సహకరించ లేదన్నారు. ఖమ్మంజిల్లాలోని భూములకు నీరు అందించేందుకు 75 ఏళ్లలో కాంగ్రెస్ ఏమి చేయలేదని కానీ బిఆర్‌ఎస్ పాలనలో 37 టిఎంసిలతో సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను సాగునీరుగా అందించాలని ప్రాజెక్టు ప్రారంభించామన్నారు. అలవి కాని హామీలతో చేతకాని, చేవలేని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని ఇచ్చిన ఏ హామీని నెరవేర్చే పరిస్థితిలో లేదన్నారు. బిఆర్‌ఎస్ పాలనలో వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేశామని కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. బిఆర్‌ఎస్ పాలనలో వరి కోతలు ఉంటే ఇప్పుడు కరెంటు కోతలు ఉన్నాయని కేసిఆర్ ఎద్దేవా చేశారు. ఎన్‌టి రామారావు రాక ముందు కాంగ్రెస్ పాలన ప్రజలను ఇబ్బందులు పెట్టిందని కానీ ఎన్‌టిఆర్ సంక్షేమం ఒక చరిత్ర అని అది మరువలేనిదని కేసిఆర్ తెలిపారు. పక్కగృహాలు, జనతా వస్త్రాలు, శిస్తు రద్దు, పింఛన్ అన్నింటికి మించి కిలో రెండు రూపాయల బియ్యం పంపిణీని ప్రజలు ఇంకా మరిచిపోలేదన్నారు. 24 గంటల విద్యుత్ సరఫరా చేసి రైతు బంధు, రైతు బీమా, కళ్యాణలక్ష్మి ద్వారా లక్ష రూపాయల నగదు ఇచ్చిన ఘనత బిఆర్‌ఎస్‌ది అన్నారు. లక్ష కాదు లక్షతో పాటు తులం బంగారం అన్నారు. ఎంత మందికి ఇచ్చారో చెప్పాలన్నారు. ఒక మంత్రిని రైతు బంధు గురించి ప్రశ్నిస్తే చెప్పుతో కొడతామంటున్నారని కానీ రైతుల చెప్పులు మరింత బలంగా ఉంటాయన్నా వాస్తవాన్ని తెలుసుకోవాలన్నారు. విద్యుత్ సరఫరా పై మాట్లాడితే విద్యుత్ మంత్రి భట్టివిక్రమార్క నన్ను అబద్దాల కోరు అంటున్నారని కానీ ఆయన భట్టి విక్రమార్క కాదని వట్టి విక్రమార్క అన్నారు. ఉస్మానియా విశ్వ విద్యాలయంలో నీళ్ల కొరతతో హాస్టళ్లు మూసేస్తుంటే నీరు, విద్యుత్ సరఫరా చేయాల్సింది పోయి అధికారికి నోటీసు ఇచ్చారని ఇది కాంగ్రెస్ తీరు అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేసిఆర్ లక్ష మాఫీ చేస్తే నేను రెండు లక్షలు చేస్తానంటూ హామీ ఇచ్చారని డిసెంబరు తొమ్మిదిన రద్దు చేస్తానన్న ఇప్పటి వరకు చేయలేదని కేసిఆర్ తెలిపారు. హరీష్‌రావు రాజీనామాకు సిద్ధమైతే సిఎం తోక ముడిచిందని తొక్కుతా, జైలులో పెడతా, పేగులు మెడలో వేసుకుంటా అంటూ పదేళ్లుముఖ్యమంత్రిగా పనిచేయడంతో పాటు తెలంగాణను సాధించిన నన్ను ఉద్దేశించి మాట్లాడడం సబబేనా అని కేసిఆర్ ప్రశ్నించారు. సాగర్‌లో కనిష్ట నీటి మట్టం ఉన్నా నీళ్లు ఇచ్చి పంటలను కాపాడానాని కానీ ఇప్పుడు 510 అడుగులు ఉన్నా పంటలు ఎండబెట్టారన్నారు. రేవంత్‌రెడ్డి మాటలకు భయపడమని కానీ పార్లమెంటు ఎన్నికల తర్వాత రేవంత్‌రెడ్డి బిజెపిలోకి జంప్ చేస్తారని బిజెపి నేతలు అంటున్నారని కానీ ఆయన మౌనం ఎందుకు వహిస్తున్నారో చెప్పాలన్నారు. రాష్ట్రంలో రాజకీయ అనిశ్చితి నెలకొందని యువత దీనిపై దృష్టి సారించాలని దేశం, రాష్ట్రం మీదేనని మీ భవిష్యత్తు కోసం ఆలోచన చేయాలని కేసిఆర్ పిలుపునిచ్చారు. ఉమ్మడి ఖమ్మంజిల్లాకు రెండు మెడికల్ కళాశాలలను ఇచ్చానని ఖమ్మం నగరాన్ని అజయ్ నేతృత్వంలో అభివృద్ధి చేశామని దీనిని ప్రజలు మరవవద్దన్నారు. తెలంగాణలో 12 స్థానాలు గెలవబోతున్నామని సంకీర్ణం ఏర్పడితే నామ నాగేశ్వరరావు మంత్రి అవుతారని ఈ జిల్లాకు మేలు జరుగుతుందని దీనిని దృష్టిలో ఉంచుకుని కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఖమ్మంలో కేసిఆర్ నిర్వహించిన బస్సు యాత్రకు అపూర్వ స్పందన లభించింది. కాల్వొడ్డు నుంచి శ్రీశ్రీ విగ్రహం వరకు బస్సు యాత్ర సాగింది. రేపు తల్లాడ, కొత్తగూడెం లో జరిగే కార్యక్రమంలో కేసిఆర్ పాల్గొననున్నారు. కేసిఆర్ వెంట రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఖమ్మం అభ్యర్థి నామ నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు, ఎంఎల్‌సి తాతా మధుసూదన్, శాసన సభ్యులు పల్లా రాజేశ్వరరెడ్డి, మాజీ శాసన సభ్యులు కందాళ ఉపేందర్‌రెడ్డి, సండ్ర వెంకటవీరయ్య, మదన్‌లాల్, మెచ్చా నాగేశ్వరరావు, జెడ్పి ఛైర్మన్ లింగాల కమల్‌రాజు, మేయర్ నీరజ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలన
# కుంభకోణాలమయం

(మొదటిపేజీ తరువాయి)
మండుటెండను సైతం లెక్కపెట్టకుండా సభకు హాజరైన జనాన్ని చూస్తుంటే సంతోషంగా ఉందని, దీనిని బట్టి చూస్తే ఖమ్మం, మహబూబాబాద్ పార్లమెంట్ స్థానాలు బిజేపి కైవసం చేసుకోబోతోందనే ఆశాభావం వ్యక్తం చేశారు. దేశంలో మతం ఆధారంగా రిజర్వేషన్లు కల్పించడం సరికాదని, కానీ ఎస్సి, ఎస్టి, బిసి రిజర్వేషన్లు తొలగించి వాటిని ముస్లీంలకు ఇచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ప్రయత్నిస్తోందని నడ్డా మండిపడ్డారు. నరేంద్ర మోడి నాయకత్వంలో ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని చెప్పారు. రైతులతో పాటు అన్ని వర్గాల ప్రజలకు ఆ ఫలాలు అందుతున్నాయని, రాబోయే ఏడేళ్లలో కూడా దేశాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని, దేశంలో ఆదివాసీల సమస్యల పరిష్కారానికి బిజేపి కట్టుబడి ఉందని, వారి సంస్కృతి సాంప్రదాయాలు పెద్ద పీఠ వేస్తున్నట్లు చెప్పారు. ఇది ఎన్నికల సమయంలో, దేశం, రాష్ట్రం బాగుండాలని బిజేపి కోరుకుంటోంది, అది మాతోనే సాధ్యం అన్నారు. శక్తివంతమైన ప్రభుత్వం బిజేపి మాత్రమే అని కాంగ్రెస్ బలహీనమైన ప్రభుత్వం అని, వారి పాలన అంతా దుర్మార్గమన్నారు. ప్రతిపక్షాల నాయకులు జైళ్లలో లేద బెయిళ్లపై మాత్రమే ఉన్నారని, సోనియా గాంధీ, రాహూల్ గాంధీ, లాలూ ప్రసాద్ యాదవ్, చిదంబరం, కార్తీక్ చిదంబరం తదితరులు బెయిల్‌పై బయట ఉన్నారన్నారు. అరవింద్ కేజ్రీవాల్, కవిత జైళ్లో ఉన్నారని యద్దేవా చేశారు. మోడి పాలనలో దేశంలో సమన్యాయం జరిగిందన్నారు. పేదల కోసం ఆలోచన చేసే ఏకైక ప్రభుత్వం మాదని, మోడి నాయకత్వంలో ప్రతీ పేదవారికి మేలు చేకూరుతోందన్నారు. ఈ ఎన్నికల్లో ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి వినోద్ రావు, మహబూబాబాద్ అభ్యర్థి అజ్మీరా సీతారాం నాయక్‌లకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

**నేను పక్కా లోకల్ : ఎంపి అభ్యర్థి వినోద్ రావు...**
నేను పక్కా లోకల్ అని, వియ్యంకుడి కోటాలో వచ్చిన నాన్‌లోకల్‌ని నమ్మవద్దని ఖమ్మం పార్లమెంట్ బిజేపి అభ్యర్థి వినోద్ రావు ప్రజలకు సూచించారు. ప్రచారంలో భాగంగా తాను వెళ్లిన ప్రతీ చోటూ ప్రజలు చూపించే ఉత్సాహం, ఆదరణ సంతోషాన్ని ఇస్తుందని, దీనిని బటి చూస్తుంటే ఖమ్మంలో కాషాయం జెండా ఎగురడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌ఏ వెంకట రమణారెడ్డి, బిజేపి నాయక్‌లు కె లక్ష్మణ్, పి సుధాకర్ రెడ్డి, రవీంధర్ రెడ్డి, మహబూబాబాద్ పార్లెమెంట్ అభ్యర్థి అజ్మీరా సీతారామ్ నాయక్, రంగా కిరణ్, జె శ్రీకాంత్, రామలింగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

**జనం లేక వెలవెల...**
బిజేపి నిర్వహించిన జనసభ జనం లేక వెలవెలబోయింది. ఓ వైపు అంతా ఖాళీ కుర్చులు దర్శనమిచ్చాయి. కనీసం వాటిలో కూర్చునేందుకు కూడా జనం లేరు. జనాన్ని తరలించేందుకు బిజేపి చేసిన ప్రయత్నాలు బెడిసి కొట్టాయి. దీంతో నాయకుల్లో కొంత అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా జనం లేని కుర్చీలను విలేకరులు ఫొటోలు తీసేందుకు ప్రయత్నించగా సెల్‌ఫోన్లు, కెమోరాలను కొందరు లాక్కున్నారు. దీంతో సభ మధ్యలో కొంత గందరగోళ పరిస్థితి తలెత్తింది. జనాన్ని పోగేసుకోవడం రాని వారు వాస్తవాలు చూపించే వారిపై చిందులేయడం సరికాదని సభకు వచ్చిన ప్రజలు మాట్లాడుకోవడం విశేషం.

# కాంగ్రెస్‌లో చేరిన ఇరువురు కార్పొరేటర్లు

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఖమ్మం కార్పోరేషన్‌కు చెందిన ఇరువురు కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో 38, 56 డివిజన్ల కార్పొరేటర్లు ఆలియా షౌఖత్ అలీ, పైడిపల్లి రోహిణి సత్యనారాయణ, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ కండువ కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర అధ్యక్షులు మహ్మద్‌జావిద్, నాయకులు రాయల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మి నారాయణ, సాధు రమేష్‌రెడ్డి, మిక్కిలినేని నరేంద్ర, పలువురు నాయకులు పాల్గొన్నారు.




# ముగిసిన ఉపసంహరణ గడువు

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ఉపసంహరణ గడువు సోమవారం ముగిసింది. ఆరుగురు స్వతంత్ర అభ్యర్థులు రిటర్నింగ్ అధికారిని కలిసి నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. నామినేషన్ల ఉపసంహరణ అనంతరం ఖమ్మం పార్లమెంటు నియోజక వర్గానికి సంబంధించి 35 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. అందులో నలుగురు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల అభ్యర్థులు కాగా మిగిలిన వారు స్వతంత్ర అభ్యర్థులు. సోమగాని నరేంద్ర, మారం వెంకటరెడ్డి, తుడుం ఉపేందర్, పోట్ల నాగేశ్వరరావు, లింగం కృష్ణ, వడ్తియా వినోద తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. ఈనెల 18 నుండి 25 వరకు నామినేషన్లను స్వీకరించగా 45 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. ఈనెల 26న చేపట్టిన నామినేషన్ల పరిశీలనలో నలుగురు అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరణకు గురికాగా 41 మంది అభ్యర్థుల నామినేషన్లను ఆమోదించారు. నామినేషన్ల ఉప సంహరణ సోమవారం తుది రోజు ఆరుగురు స్వతంత్ర అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. ఉపసంహరణ అనంతరం ఖమ్మం బరిలో 35 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు సంబంధించి నలుగురు అభ్యర్థులు బరిలో ఉన్నారు. వారు బిఆర్‌ఎస్ పార్టీ నుంచి నామ నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నుంచి రామ సహాయం రఘురాంరెడ్డి, భారతీయ జనతా పార్టీ నుంచి తాండ్ర వినోద్‌రావు, బహుజన సమాజ్ పార్టీ నుంచి యర్రా కామేష్ బరిలో ఉన్నారు. స్వతంత్ర అభ్యర్థులుగా అన్వర్ రైస్, ఆనంద్ ప్రసాద్ కాసిన, అంతోని సురేష్, కుక్కల నాగయ్య, కొప్పుల శ్రీనివాసరావు, పాపిట్ల రామ్మూర్తి, బట్టు శ్రీనివాసరావు, అనిల్ కుమార్ మద్దినేని, అవుటపల్లి రాంబాబు, ఉల్లింగల యాదగిరి, వెదురుగట్ల చిట్టిమల్లు, కాటుకోజ్వల నాగేశ్వరరావు, కాసిమళ్ల నాగేశ్వరరావు, గంగిరెడ్డి కోటిరెడ్డి, చిలకబత్తిని స్టాలిన్, టి. జోగారాం, తంబాల రవి, నాగేశ్వరరావు లకావత్, బండారు నాగరాజు, మద్దిశెట్టి ఎర్రప్ప @ అజయ్, మల్లెంపాటి సూర్యనారాయణ, ముత్యం అర్జునరావు, ఎం. రవిచంద్ర చౌహాన్, లింగయ్య దండా, లింగాల రవికుమార్, వాసం రామకృష్ణ దొర, షేక్ అజ్జులు, షేక్ ఖలీల్‌పాషా, షేక్ బాజీబాబా, షేక్ మహ్మద్ రసూల్, షేక్ సిరాజుద్దీన్ లు బరిలో ఉన్నారు. స్వతంత్ర అభ్యర్థులకు ఎన్నికల అధికారులు గుర్తులు కేటాయించారు. మే 13న ఎన్నికలు జరగనున్నాయి. మే 11 సాయంత్రం వరకు ప్రచారానికి గడువు ఉంది.

# మార్కెట్‌లో రఘురాంరెడ్డి విస్తృత ప్రచారం




**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో ఖమ్మం పార్లమెంట్ నియోజక వర్గ కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి విస్తృత ప్రచారం నిర్వహించారు. సిపిఐ, సిపిఎం నాయకులతో కలిసి సోమవారం కాంగ్రెస్ అభ్యర్థి రఘురాంరెడ్డి, పొంగులేటి ప్రసాదరెడ్డి లు ప్రచారం నిర్వహించారు. హమాలీలు, వ్యాపారులు, రైతులను కలిసి హస్తం గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా రఘురాంరెడ్డి మాట్లాడుతూ అందరికి అందుబాటులో ఉంటూ పాలన సాగిస్తామని తెలిపారు. రైతులు, వ్యాపారులు, హమాలీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. పొంగులేటి ప్రసాదరెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటేసి రఘురాంరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంఎలసి బాలసాని లక్ష్మి నారాయణ, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ మానుకొండ రాధాకిషోర్, కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**పెవిలియన్ మైదానంలో...**

ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి సోమవారం ఉదయం పెవిలియన్ మైదానంలో ఓటర్లను కలిసి ప్రచారం నిర్వహించారు. రాబోయే ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌సి బాలసాని లక్ష్మి నారాయణ, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ మానుకొండ రాధాకిషోర్, నాయకులు జొన్నలగడ్డ రవి, నాగండ్ల దీపక్‌చౌదరి, ఎండి ముస్తఫా, జ్యోతిర్మయి, పట్టాభి తదితరులు పాల్గొన్నారు.

# పోట్ల నామినేషన్ ఉపసంహరణ



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఖమ్మం పార్లమెంటు నియోజక వర్గానికి కాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన పోట్ల నాగేశ్వరరావు తన నామినేషన్‌ను సోమవారం ఉపసంహరించుకున్నారు. ఈ మేరకు నూతన కలెక్టరేట్‌లో రిటర్నింగ్ అధికారిని కలిసి నామినేషన్‌ను ఉపసంహరించుకున్నారు. కాంగ్రెస్ అభ్యర్థిగా ఏఐసిసి రామసహాయం రఘురాంరెడ్డిని ప్రకటించడంతో తన నామినేషన్‌ను ఉపసంహరించుకున్నట్లు పోట్ల తెలిపారు. కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా సమన్వయంతో ముందుకెళ్తామని అందుకే తన నామినేషన్‌ను వెనక్కి తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైరా ఎంఎల్‌ఏ మాలోత్ రాందాస్ నాయక్, రాయల నాగేశ్వరరావు, పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మహ్మద్ జావిద్, దొబ్బల సౌజన్య, లకావత్ సైదులు, మలీదు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# జార్ఖండ్ అధికారుల బృందం ఖమ్మంలో పర్యటన

## సాగు బాగు ప్రాజెక్టు అధ్యయనం



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** తెలంగాణ రాష్ట్రంలో సాగు బాగు ప్రాజెక్టు అధ్యయన నిమిత్తం జార్ఖండ్ రాష్ట్ర వ్యవసాయ, ఉద్యానవన శాఖల డైరెక్టర్ కుమార్ తారాచంద్ ఆధ్వర్యంలో బృందం రాష్ట్రంలో పర్యటిస్తుంది. అందులో భాగంగా సోమవారం ఖమ్మంజిల్లాకు చేరుకున్న జార్ఖండ్ బృందం జిల్లా కలెక్టర్ విపి గౌతమ్‌ను నూతన కలెక్టరేట్‌లో కలిశారు. ఈ సందర్భంగా వ్యవసాయ, ఉద్యానవన రంగంలో చేపడుతున్న చర్యలు, సాగు బాగు ప్రాజెక్టు అమలు గురించి జార్ఖండ్ బృందానికి కలెక్టర్ వివరించారు.ఈ కార్యక్రమంలో బృందంలోని అధికారులు జార్ఖండ్ రాష్ట్ర ప్రత్యేక కార్యదర్శి, సలహాదారు ప్రదీప్ కుమార్ హజారే, జార్ఖండ్ రాష్ట్ర కార్యదర్శి, ఓఎస్‌డి అభినవ్ మిశ్రా, ఖమ్మంజిల్లా వ్యవసాయ అధికారిణి విజయ నిర్మల, డిజిటల్ గ్రీన్ ప్రాజెక్టు మేనేజర్లు జ్యోతి, యశోద, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ నియంత్రి గల వద్ద వాటర్ క్యూరింగ్




**ప్రజాపక్షం/కల్లూరుః** కల్లూరు మండల పరిధిలోని పెద్ద కోరుకొండి కల్లూరు విద్యుత్ నియంత్రి గల వద్ద ఎర్త్ వైరింగ్ వద్ద భూమిలో తేమ ఉండేందుకు సరఫరాలో హై వోల్టేజ్ లో వోల్టేజ్ మరియు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు విద్యుత్ శాఖ అధికారులు గణేష్, తిరుపతయ్యల ఆధ్వర్యంలో పంచాయతీ ట్రాక్టర్ల తో 1100 నియంత్రికల వద్ద ఎర్త్ వైరింగ్ పైపుల వద్ద నీటితో మే నెల వరకు తడుపుతామని తడపడం వల్ల ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు 26,000 వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా సిబ్బందితో సేవలు అందిస్తున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలుపుతున్నారు. ప్రమాదాల నివారణకు ఎప్పటికప్పుడు సిబ్బంది అప్రమత్తంగా ఉండి గ్రామాలలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా నివారణకు పలు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు వారు పేర్కొంటున్నారు గ్రామాలలో ఉన్న వినియోగదారులు నియంత్రికల వద్ద ఎలాంటి ప్రమాదాలు జరిగిన జరుగుతున్న వెంటనే సిబ్బందికి సమాచారాన్ని అందించాలని అధికారులు వినియోగదారులకు సూచిస్తున్నారు.

# కాంగ్రెస్‌నే యాదవులు, కురుమలకు గుర్తింపు

## డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలోనే యాదవులు, కురుమలు కు గుర్తింపు వచ్చిందని డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ అన్నారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు....ప్రస్తుతం కాంగ్రెస్ అభ్యర్థి రఘురామిరెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. యాదవులు, కురుమలు మరింత అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ అధికారంలో ఉండాలని అన్నారు. కాంగ్రెస్ 2006 ప్రభుత్వం హాయంలో అనాటి ప్రభుత్వం గొర్రెలు, మేకల ఫెడరేషన్ ను ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. గత ప్రభుత్వ హాయంలో గొర్రెలు పంపిణీలో అక్రమాలకు పాల్పడ్డారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత అక్రమాలు వెలుగులోకి వచ్చాయని అన్నారు. ఎవరిని వదిలేదు లేదని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్ధి రఘురామిరెడ్డి గెలుపుతో యాదవులు, కురుమల ఆర్థికాభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు మల్లెబోయిన శ్రీనివాసరావు, సీతారాములు, మార్తి కోటి, వెంకటేష్, రవి,శేఖర్, చిలకల భూషయ్య, లిక్కి హనుమంతరావు, మేకల శ్రీను, మన్నె కోటేశ్వరరావు, యర్రబోయిన నర్సయ్య, నవీన్, బాలిన శ్రీశైలం, నాగేశ్వరరావు, నరేష్, నగేష్, వలరాజు పాల్గొన్నారు.

# మే ఒకటి నుంచి వేసవి క్రీడా శిక్షణ శిబిరం



**ప్రజాపక్షం/కల్లూరుః** మే ఒకటో తేదీ నుంచి జూన్ 1వరకు వేసవి శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు వ్యాయామ ఉపాధ్యాయులు వీరరాఘవయ్య తెలిపారు. కల్లూరు లోని మినీ స్టేడియం ఆవరణలో పలు రకాల క్రీడలు ప్రతిరోజు ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు సాయంత్రం ఐదు గంటల నుంచి 7 గంటల వరకు శిక్షణ నిర్వహించబడునున్నట్లు ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని మండల పరిధిలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఈ అవకాశం కలగని ఆసక్తి గలవారు ప్రతిరోజు పాల్గొనవచ్చునని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 9440 669 401 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

# ఎన్నికల నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి

## పాలేరు ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజేశ్వరి




**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** ఎన్నికల నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని పాలేరు ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజేశ్వరీ అన్నారు. మండలం లోని పైనంపల్లి జిల్లా సరిహద్దు చెక్‌పోస్టు ను సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. చెక్‌పోస్టుల వాహనాల రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు...ఎన్నికలు సమీపిస్తున్నందున్న నిఘా మరింత పెంచాలని అన్నారు. ఏ ఒక్క వాహనం ను వదిలి పెట్టవద్దని సూచించారు. ప్రతీ వాహనం ను తనిఖీ చేయాల్సిందేనని అన్నారు. తాయిలాలు జిల్లాలోకి ఎట్టి పరిస్థితులలో ప్రవేశించకూడదని అన్నారు. ఎంతటి వారైనా సరే వాహనాలు ఆపి తనిఖీ చేయాల్సిందేనని అన్నారు. 24 గంటలు అప్రమతంగా ఉండాలని అన్నారు. అనంతరం పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. బీఎల్‌వో లకు పలు సూచనలు అందించారు. ఓటర్ల కు స్లిప్పులు పంపిణీ కార్యక్రమం ను పరిశీలించారు. ఈకార్యక్రమంలో చెక్‌పోస్టు తనిఖీ అధికారి, ఇరిగేషన్ ఏఈ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తా



**ప్రజాపక్షం/కల్లూరుః** క్రైస్తవ సంఘాలలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో క్రైస్తవులందరికీ సంక్షేమ పథకాన్ని అందేలా కృషి చేస్తానని అన్నారు. కల్లూరు లోని ఎన్ఎస్పి లో ప్రార్థన మందిరంలో పాస్టర్ల సమావేశం జరిగింది. సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయనను పాస్టర్లు ఘనంగా శాలువాలతో, పుష్పగుచ్ఛాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు ఎనోష్ కుమార్, నిర్మల్ కుమార్, రమేష్, డేవిడ్ రాజ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పాఠశాలను సందర్శించిన సమగ్ర శిక్షణా అధికారులు



ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : రఘునాథపాలెం మండలంలో పలు పాఠశాలలను సమగ్ర శిక్షణాధికారులు పరిశీలించారు. సోమవారం సమగ్ర శిక్షా అదనపు రాష్ట్ర పథక సంచాలకులు జి. రమేష్, మండల పరిధిలోని వేపకుంట్ల ఉన్నత పాఠశాల, చింతగుర్తి ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించారు. ఆయా పాఠశాలల్లో జరుగుతున్న అమ్మ ఆదర్శ అభివృద్ధి పనులను పరిశీలించారు. అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నందుకు జిల్లా కలెక్టర్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈవో సోమశేఖర శర్మ, ప్లానింగ్ కో ఆర్డినేటర్ రామకృష్ణ, సిఎంవో రాజ శేఖర్, జిఈసివో భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మేడేను విజయవంతం చేయండి



ప్రజాపక్షం/ఖమ్మం రూరల్ : కార్మికుల హక్కుల కోసం రక్తాన్ని చిందించిన చారిత్రాత్మకమైన రోజైన మే1(అంతర్జాతీయ కార్మిక దినోత్సవం)ను విజయవంతం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్ సోమవారం ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు. ఖమ్మం రూరల్ మండలంలోని అన్ని సిపిఐ శాఖలలో అరుణ పతాకాలను ఆవిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఎర్రజెండాల రెపరెపల నడుమ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో జరుపుకోవాలన్నారు. కార్మికులు, అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు, ఆశాకార్యకర్తలు,నిర్మాణరంగ కార్మికులు, హమాలిరంగాల కార్మికులు, ఆటో యూనియన్ కార్మికులు, ఏఐటీయూసీ అనుబంధ సంఘ కార్మికులు, సిపిఐ నాయకులు, శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## నాగయ్య మృతి సిపిఐకి తీరని లోటు





ప్రజాపక్షం/ మధిర : మండల పరిధిలోని మల్లారం సిపిఐ గ్రామశాఖ కార్యదర్శి మందడపు రామారావు తండ్రి సీనియర్ నాయకులు మందడపు నాగయ్య(90) అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. ఆయన మృతి వార్త తెలుసుకున్న సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంత రావు, జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ నాగయ్య మృతదేహాన్ని సందర్శించి జెండాను కప్పి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం భాగం హేమంతరావు మాట్లాడుతూ సిపిఐలో క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా ఉంటూ మల్లారం గ్రామంలో సిపిఐ పటిష్టతకు కృషి చేశారని కొనియాడారు. నాగయ్య మృతి సిపిఐకి తీరని లోటన్నారు. తన కుటుంబం సిపిఐ పార్టీకే అంకితం చేశారన్నారు. ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించడమే మనం అమరులకు ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. అనంతరం కుటుంబసభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, మందడపు రాణి, మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు, మండల సహాయ కార్యదర్శులు పెరుమాళ్ళపల్లి ప్రకాశ్ రావు, చావా మురళీకృష్ణ, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్, మండల కార్యవర్గ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ, సిరివెరి శ్రీను, మచ్చ వెంకటేశ్వరరావు, అశోక్, కాంగ్రెస్ గ్రామశాఖ కార్యదర్శి కరివేద రాంబాబు, కొంగర వెంకటేశ్వరరావు, మచ్చ రంగారావు తదితరులు ఉన్నారు.

## ఉచిత కోచింగ్ క్యాంపును సద్వినియోగం చేసుకోండి

ప్రజాపక్షం/ మధిర : 15సంవత్సరాలలోపు విద్యార్థి, విద్యార్థినిలకు బ్యాడ్మింటన్, కబడ్డీ క్రీడల సమ్మర్ ఉచిత కోచింగ్ క్యాంపు సద్వినియోగం చేసుకోవాలని ఎంఇఓ వై.ప్రభాకర్ తెలిపారు. మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాల వెనుక ఉన్న గ్రీన్‌ఫీల్డ్ ఇండోర్ స్టేడియం నందు మే 1వ తేదీ నుండి 30వ తేదీ వరకు ఉదయం 7గంటల నుండి 9గంటలకు, సాయంత్రం 5.30గంటల నుండి 7గంటల వరకు ఖమ్మం జిల్లా డిస్టిక్ యూత్ అండ్ స్పోర్ట్స్ అథారిటీ వారిచే ఉచిత కోచింగ్ క్యాంపును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ఉచిత కోచింగ్ క్యాంపు సద్వినియోగం చేసుకోవాలని, పూర్తి వివరాలకు 9849125569నెంబర్‌కు సంప్రదించాలని తెలిపారు.

# అభ్యర్థులకు అగ్ని పరీక్షే..!

**-ఎండలతో రోడ్లు నిర్మానుష్యం**
**-ఉదయం, సాయంత్రం వేళల్లోనే ప్రచారం**
**-కనిపించని ప్రచార సందడి**



ప్రజాపక్షం/నేలకొండపల్లి : లోక్‌సభ ఎన్నికల లో కీలక ఘట్టమైన నామినేషన్ల స్వీకరణ, పరిశీలన పక్రియ పూర్తెయింది. ఖమ్మం లోక్‌సభ నియోజకవర్గంలో మొత్తం 35 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. అభ్యర్థుల లెక్క తేలింది. ఇక ప్రచారం మరింతగా వేడెక్కింది. మరో వైపు రోజు రోజు కు పెరుగుతున్న ఎండ తీవ్రత వలన ప్రజలు సతమతమవుతున్నారు. పూర్తిగా క్షేత్ర స్థాయిలో నిమగ్నమయ్యారు. సమయం అసన్నమైన తరుణంలో ఎండ ఓ సవాలు గా మారింది. పది రోజులు మాత్రమే ప్రచారం కు గడువు ఉండటంతో అన్ని ప్రధాన పార్టీలు జోరు పెంచాయి. కానీ ఎండకు భయపడి ప్రజలు బయటకు రావటం లేదు. దీంతో వచ్చిన వారితోనే మమ అనిపిస్తున్నారు. మిట్టమధ్యాహ్నం ప్రచారం ఎలా చేయాలి. ఒక వేళ ప్రచారానికి శ్రేణులను సమీకరించాల్సిన వస్తే ముందుకు సాగటం సాధ్యం కాదని అనే ప్రశ్నలు ఆయా పార్టీలో ఉత్పన్నమవుతున్నాయి. ఖమ్మం జిల్లాలో వివిధ పార్టీల ప్రముఖుల సభలకు , సమావేశాలకు, రోడ్ షోలకు తరలించినా ఎండ తీవ్రతను బట్టి వచ్చిన నేతలు కూడ ఎక్కువ సమయం కేటాయించకుండా త్వరగా ముగిస్తున్నారంటే పరిస్తితి ని అర్ధం చేసుకోవచ్చు. ఉదయం , సాయంత్రం కంటే కూడ రాత్రి సమయంలో ఎక్కువగా సభలు, సమావేశాలు నిర్వహిస్తున్నారు.

**సభల కంటే....ఇంటింటికే ప్రాధాన్యత.....**

లోక్‌సభ ఎన్నికల ప్రచారం విచిత్రంగా ఉంది. ప్రచారం అంటే ఉరుకులు పెట్టి వచ్చే వారు,ఎండ దెబ్బ కు నేను రాను అంటూ వెనకడుగు వేస్తున్నారు. సభలకు కంటే ఇంటింటి ప్రచారం కు ప్రాధాన్యత ఇవ్వాలని నాయకులు యోచిస్తున్నారు. అవసరమైతే ఒక్కో ఇంటికి మూడు సార్లు వెళ్లిన పర్వాలేదు. కానీ ఎండ తీవ్రత నుంచి ప్రజలకు ఇబ్బందులు రాకుండా స్తానిక నాయకులు కూడ జాగ్రత్తలు తీసుకుంటున్నారు. పార్లమెంట్ పరిధిలోని సత్తుపల్లి, కొత్తగూడెం లాంటి నియోజకవర్గంలో అధిక వేడి ఉండటంతో అక్కడ మరి కొంత ఇబ్బంది గా మారింది.

**మార్నింగ్ వాక్ వద్దనే ప్రచారం.....**

ప్రచారం ను మరో రకంగా నాయకులు వినియోగించుకుంటున్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఇంటింటికి ప్రచారం చేసినప్పటీకీ , పట్టణాలలో మాత్రం ఉదయం, సాయంత్రం వేళలలో వాకింగ్ చేసే వాకర్స్ ను కలిసి అభ్యర్థులను ఓట్లు అభ్యర్థిస్తున్నారు. అన్ని పార్టీల అభ్యర్థుల దాదాపు ఇదే పనిలో నిమగ్నమై వాకింగ్ ను వినియోగించుకుంటున్నారు. ఇటు వాకింగ్ చేసినట్లు ఉంటుంది. అటు ప్రచారం చేసినట్లు గా ఉండటంతో రెండు విధాలుగా అభ్యర్థులకు ప్రయోజనం కలుగుతుంది.

**నాయకుల రహస్య సమావేశాలు....**

ఖమ్మం పార్లమెంట్ పరిధిలోని పాలేరు, ఖమ్మం, మధిర, వైరా, సత్తుపల్లి, కోత్తగూడెం నియోజకవర్గాలలో అభ్యర్థులు పర్యటించేందుకు సమయం లేకపోవటంతో మండల, గ్రామ స్థాయి నాయకుల తో అన్ని ప్రధాన పార్టీలు సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఓటర్ల ను అకర్షించేలా నాయకత్వం తీసుకోవాల్సిన జాగ్రత్తల పై ఇంచార్జీలు దిశా నిర్దేశం చేస్తున్నారు. మొత్తం మీద ఖమ్మం పార్లమెంట్ ఎన్నికలలో ప్రచారం కు ఎండ దెబ్బ ఎఫెక్ట్ తగిలింది. కానీ ఈ ప్రభావం ఎవరిపై పడుతుందో వేచి చూడాల్సిందే మరి.

## పోలీస్ ఆధ్వర్యంలో ఓటు హక్కుపై అవగాహన

**సిఆర్‌పిఎఫ్ డీఎస్పీ వృషాలిని, సీఐ కరుణాకర్**




ప్రజాపక్షం/పినపాకః ఓటు ప్రజాస్వామ్యానికి పునాది అని, ఓటు అనే రెండక్షరాల పదం దేశ చరిత్రనే మార్చేస్తుందని పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు ఓటు హక్కు నిర్భయంగా వినియోగించుకోవాలని సిఆర్‌పిఎఫ్ డీఎస్పీ వృషాలిని అన్నారు. సోమవారం పినపాక మండలం ఈ బయ్యారం క్రాస్ రోడ్డు నుండి పంచాయతీ కార్యాలయం వరకు, పంచాయతీ కార్యాలయం నుండి ఎస్సీ కాలనీ మీదుగా టీఎస్ఎస్పీ, సిఆర్‌పిఎఫ్, స్థానిక పోలీస్ బలగాలతో సీఐ కరుణాకర్ ఆధ్వర్యంలో కవాతు నిర్వహించారు. అసాంఘిక శక్తులకు తావు ఇవ్వకుండా ఓటర్లు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకొని నచ్చిన నాయకుడిని ఎన్నుకోవాలన్నారు. పోలీసులు ఎల్లప్పుడూ అండగా ఉంటారని తెలిపారు. ఓటు హక్కు పై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామాల్లో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వెంటనే పోలీసులకు తెలియజేయాలన్నారు.కార్యక్రమంలో ఎస్సై వెంకటప్పయ్య, కరకగూడెం ఎస్సై రాజేందర్, మణుగూరు సబ్ డివిజన్ పోలీసులు, హెడ్ కానిస్టేబుల్ దిలీప్, కానిస్టేబుల్ శ్రీను, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ ఫలితాల్లో ప్రతిభ చాటిన సాయిస్ఫూర్తి విద్యార్థులు



ప్రజాపక్షం/సత్తుపల్లి రూరల్: జవహర్ లాల్ నెహ్రు టెక్నలాజికల్ యూనివర్సిటీ( జేఎన్టీయూ) హైదరాబాద్ బిటెక్ మూడవ సంవత్సరం ఫైనల్ పరీక్షా ఫలితాల్లో సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల అత్యుత్తమ ప్రతిభ చూపారు. బిటెక్ మూడవ సంవత్సరం ఫైనల్ పరీక్షా ఫలితాలు సోమవారం జవహర్ లాల్ నెహ్రు టెక్నలాజికల్ యూనివర్సిటీ ఫలితాలు వెల్లడించినట్లు కళాశాల కరస్పాండెంట్, సెక్రటరీ దాసరి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అగ్రస్థానంలో నిలిచి కళాశాల ఘనతను పునరావృతం చేశారని కళాశాల పరీక్షల విభాగాధిపతి, ఈసిఈ విభాగాధిపతి డాక్టర్ పాములశేఖర్ బాబు తెలిపారు. బ్రాంచీల వారీగా విద్యార్థులు సాధించిన ఫలితాలు ఇలా ఉన్నాయి. ట్రిపుల్ ఈఈఈ విభాగంలో వాడవల్లి అనూష 7.27/10, సాధు. మహతి 7.23/20, నిమ్మటూరి.హేమ 67.23/10, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో దేవత మోక్షిత్ 7.32/10, ఈసిఈ విభాగంలో కొత్తూరు చంద్రిక 09/10, గార్లపాటి శివాని 7.77/10, సియస్ సి చల్లపల్లి కావ్య 8.05/10, కాశ్యం శెట్టి హేమంత్ సింగ్ 7.59/10, పానుగంటి అభినయ 7 59/10, సియస్ యం విభాగంలో కడెం నవ్య 7.95/10, వనమా గాయత్రి 7.82/10, సెమిస్టర్ గ్రేడ్ పాయింట్ అవేరేజ్ (ఎస్ జి పి ఏ )తో బ్రాంచీల వారీగా విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త, హెటిరో ఫార్మాస్యూటికల్ కంపెనీ అధినేత,రాజ్యసభ సభ్యులు, సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ బండి పార్థసారథిరెడ్డి, విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ బండి అన్విద వర్చువల్ గా మాట్లాడుతూ అధ్యాపకులు, తల్లీదండ్రులు విద్యార్థినీ, విద్యార్థుల కృషి అభినందనీయమన్నారు. మంచి ఫలితాలు సాధించిన విద్యార్థినీ,విద్యార్థులకు అభినందనలు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వూటుకూరి శేషారత్నకుమారి మాట్లాడుతూ జవహర్ లాల్ నెహ్రు టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ పరిధిలో మంచి అకాడమిక్ ఎక్సలెన్స్ ను సాధించే బహుకొద్ది కళాశాలల్లో సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల ఒకటి అన్నారు. ఫలితాలు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ ప్రభాకర్ రెడ్డి అన్నీ ఇంజనీరింగ్ బ్రాంచీల విభాగాధిపతులు విద్యార్థినీ, విద్యార్థులకు అభినందనలు తెలియజేసారు.

# మీతోనే ఉంటా.. మీ వెంటే ఉంటా..

**-ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రఘురాంరెడ్డి**





ప్రజాపక్షం/అన్నపురెడ్డిపల్లి: అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచార నేపథ్యంలో భాగంగా ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామ సహాయం రఘురాంరెడ్డి ఎన్నికల ప్రచార సభను మండల నాయకులు పరసా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి రామ సహాయం రఘురాంరెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను ప్రవేశపెట్టి ఐదు గ్యారెంటీలను నెరవేర్చిందని ఎన్నికల అయిపోయిన అనంతరం ఆరో గ్యారెంటీలనుకూడా ప్రజలకే అందజేస్తుందన్నారు. ఖమ్మం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే నాకంటూ ఒక గ్యారెంటీ ఉందని అదే అనునిత్యం మీ మధ్యన ఉంటూ మీతోనే ఉంటూ ప్రజల సమస్యలను తీరుస్తూ అందరికీ చేదోడు వాదోడుగా సహాయపడుతూ, ప్రభుత్వ పథకాలను ప్రతి గడపకు అందించే విధంగా ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రికొత్తగూడెం జిల్లాల అభివృద్ధి కొరకు నిత్యం పోరాడుతూనే ఉంటానని, ఇదేనా గ్యారెంటీఅని, ప్రజాసమస్యలను లోక్‌సభలో ప్రజాగొంతుకై వినిపిస్తానని, ఈ ఎన్నికలతో రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయాలని, దీనికోసం ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో అశ్వారావుపేట శాసన సభ్యులు జారె ఆదినారాయణ, రాష్ట్ర హౌసింగ్ ఛైర్మన్ మువ్వా విజయబాబు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు వనమా గాంధీ, జిల్లా కాంగ్రెస్ నాయకులు బాలసాని లక్ష్మీనారాయణ, మండల కాంగ్రెస్ నాయకులు బానవత్ భీముడు, చల్ల పుల్లయ్య, వేముల రమణ, నేరెళ్ల లాలయ్య, నున్న బసవయ్య, రంజా శ్రీను, దుబ్బాకుల రాము, నరసింహారావు, రామ్‌రెడ్డి వెంకటరెడ్డి, యువజన నాయకులు వేముల నరేష్, గుజ్జా పూర్ణ, లాలు వేణు, రాజా, శ్రీను, పాల్గొన్నారు.

## 138వ మేడేని విజయవంతం చేద్దాం



ప్రజాపక్షం/చర్ల : 138వ మే డే నిజయప్రథం చేద్దామని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కల్లూరి వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏఐటియూసి అనుబంధ కార్మిక సంఘాలు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కల్లూరి మాట్లాడారు. దేశంలో కార్పోరేట్‌లు అదాని, అంబానీలకు ఊడిగం చేస్తున్న మోడిని గద్దె దించడం కోసం, కార్మిక చట్టాల పునరుద్దరణపై బిజెపిని ఓడించాలన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మిక, కర్షక ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తూ కార్పోరేట్లకు కొమ్ము కాస్తోందన్నారు. ఎన్నో త్యాగాలు, పోరాటాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలని, నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే పునరుద్దరించాలని,భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన అవసరం మనకు ఎంతైనా ఉందని అన్నారు. అమెరికా నగరంలో హై మార్కెట్‌లో 1886 మే 1న సమ్మె చేయాలని నిర్ణయించిన భారీ నిరసన ప్రదర్శన చేస్తుంటే పెట్టుబడిదారులు, వారి గుండాలు పోలీసులు జరిపిన కాల్పుల్లో అనేక మంది మృత్యువాత పడ్డారని, వారి రక్తంతో తడిసిందే మన ఎర్రజెండా అన్నారు. మే డే విజయవంతం కోసం అంతా కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. గుంజి మాల్యాద్రి, ఎస్‌కె ఖాజా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు అడ్డగర్ల తాతాజీ, శ్రీను, రాము, రాజు, చుక్కయ్య, నాగరాజు, ముత్తయ్య, వీరమ్మ, సమ్మయ్య, మంగమ్మ, నరసమ్మ, రాజారావు, నాగేశ్వరరావు, రామారావు, సత్యనారాయణ, గాంధీ, కన్నయ్య, రమేష్, లక్ష్మి , రమా, నంబూరి నాగేశ్వరరావు, తిరుపతిరావు, అనసూయ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కుటుంబాలకు చెక్కుల అందజేత



ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం : వివిధ కారణాలు, అనారోగ్యం వల్ల మృతి చెందిన పోలీసు కుటుంబాల వారికి సోమవారం ఎస్‌పి రోహిత్ రాజ్ చెక్కులను ఆందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందిన చెక్కులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కుటుంబానికి దిక్కయిన వారిని కోల్పోవడం బాధాకరమని అన్నారు. ప్రస్తుతం ఆయా కుటుంబాల పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబాలకు పోలీస్ శాఖ ఎప్పటికీ అండగా ఉంటుందని భరోసా కల్పించాలు. ఇంకా ప్రభుత్వం నుండి అందాల్సిన అన్ని రకాల ప్రతిఫలాలను త్వరలో అందేలా కృషి చేస్తామని చెప్పారు. అనంతరం అనారోగ్యంతో మృతి చెందిన ఏఎస్ఐ బి కృష్ణ కుటుంబానికి రూ.1 లక్ష, కొమరారం పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ అనారోగ్యంతో మృతి చెందిన హెడ్ కానిస్టేబుల్ సైదేశ్వరరావు కుటుంబానికి రూ.8 లక్షలు, ప్రమాదవ శాత్తు కాలువలో పడి మరణించిన హెడ్ కానిస్టేబుల్ శ్రీ దేవి కుటుంబానికి రూ.8 లక్షలు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు సత్యవతి కృష్ణారావు, శ్రీనివాసరావు, మధు తదితరులు పాల్గొన్నారు.

## ఛత్తీస్‌గడ్‌లో ఎన్‌కౌంటర్ .. మావోయిస్టు మృతి

ప్రజాపక్షం/భద్రాచలం : ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో మరో సారి ఎన్ కౌంటర్ మోత మోగింది. సుకుమా జిల్లా కిష్టారం పోలీస్ స్టేషన్ పరిధిలో మావోయిస్టు పార్టీకి చెందిన కిష్టారం ఏరియా కమిటీ సభ్యులు సమావేశం అయ్యారనే సమాచారంతో డిఆర్‌డి, సిఆర్‌పిఎఫ్, కోబ్రా, బస్తర్ ఫైటర్స్ బలగాలు సంయుక్తంగా సోమవారం కూంబింగ్ మొదలు పెట్టారు. ఈ గాలింపు చర్యల్లో భాగంగా మావోయిస్టులు తారసపడటంతో ఇరు వర్గాల మధ్య కాల్పులు చోటు చేసుకున్నాయి. సుమారు నాలుగైదు గంటల పాటు సాగిన ఈ ఎదురు కాల్పుల అనంతరం ఓ మావోయిస్టు మృత దేహం బలగాలకు లభ్యమైంది. మృత దేహంతో పాటు సంఘటనా స్థలంలో ముందు గుండు సామాగ్రిని సైతం స్వాదీనం చేసుకున్నారు. ఘటనను సుక్మా జిల్లా ఎస్‌పి కిరణ్ ఛవాన్ ధృవీకరించారు. ఈ ఎన్ కౌంటర్‌లో మరికొందరు మావోయిస్టులు మృతి చెంది ఉంటారని ఆయన అనుమానాలు వ్యక్తం చేశారు. ఈ నెల 16వ తేదిన జరిగిన ఎన్‌కౌంటర్‌లో 29 మంది మావోయిస్టులు మృతి చెందిన విషయం విధితమే. కాగా ఆ అనంతరం సోమవారం మరో సారి ఎన్ కౌంటర్ చోటు చేసుకుంది.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన జెడ్‌పిటిసి శ్రీలత



ప్రజాపక్షం/బూర్గంపాడు: అంజనాపురం గ్రామానికి చెందిన షేక్ కమాల్ వలి, రజియా బేగం దంపతుల కుమార్తె ఇమాంబీ వెడ్స్ పటాన్ జల్సా వలిల వివాహా వేడుకకు జెడ్‌పిటిసి కామిరెడ్డి శ్రీలత హాజరై, నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈకార్యక్రమం లో సయ్యద్ కరీం, షేక్ బికారి, షేక్ చిన్న హుస్సేన్, సయ్యద్ అబ్దుల్ అలీ, షేక్ పెద్ద హుస్సేన్, షేక్ కమల్ వలి, పటాన్ మొయిద్దీన్, షేక్ కరీముల్లా, వారి కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## రఘురాంరెడ్డిని గెలిపించాలి

ప్రజాపక్షం/ములకలపల్లి: ఖమ్మం ఎంపి అభ్యర్థి రామ సహాయం రఘు రామారెడ్డిని అధిక మెజార్టీతో గెలుపు కోసం సిపిఐ పార్టీ కార్యకర్తలు కృషి చెయ్యాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు నరాటి ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. సోమవారం కాంగ్రెస్ వామపక్షాలు కూటమి ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల బహిరంగ సభలో ఎంపి అభ్యర్థి రఘురాంరెడ్డి, ఎంఎల్‌ఏ జారె ఆదినారాయణతో కలిసి సభలో మాట్లాడుతూ బిజెపి, బిఆర్ఎస్ పార్టీ వలన రానున్న రోజుల్లో ప్రమాదం ఉన్నదని, దేశంలో స్వాతంత్రం అనేది మసక బారుగుందని కేవలం మతోన్మాదంతో ప్రజలని విభజిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన జడ్జి సూరిరెడ్డికి స్వాగతం పలికిన బార్ అసోసియేషన్ సభ్యులు



ప్రజాపక్షం/మణుగూరుః మణుగూరు జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు నూతన జడ్జి సూరిరెడ్డికి మణుగూరు బార్ అసోసియేషన్ సభ్యులు సోమవా రం స్వాగతం పలికారు. మణుగూరు నుండి భద్రాచలం బదిలీపై వెళ్తున్న మెజిస్ట్రేట్ మీసాల వెంకటేశ్వర్లుకు అసోసియేషన్ సభ్యులు పుష్పగుచ్ఛాలు అందజేసి వీడ్కోలు పలికారు.

## క్రిస్టియన్ మైనారిటీ అవగాహనా సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే రాగమయి



ప్రజాపక్షం/సత్తుపల్లి: నేషనల్ క్రిష్టియన్ కౌన్సిల్, తెలంగాణ క్రిష్టియన్ కౌన్సిల్ వారి ఆధ్వర్యంలో సత్తుపల్లి, అశ్వారావుపేట నియోజకవర్గాల ఫాస్టర్స్, నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ అండ్ పొలిటికల్ వింగ్ అలవాలా కరుణాకర్ ఆధ్వర్యంలో సత్తుపల్లి పట్టణ పరిధిలోని ఎంఆర్ గార్డెన్స్‌లో సోమవారం క్రిస్టియన్ మైనారిటీ అవగాహనా సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, ఖమ్మం జిల్లా పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి, మాజీ డీసీసీబీ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, మాజీ ఎమ్మెల్సీ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఖమ్మం జిల్లా పార్లమెంట్ అభ్యర్థికి ఫాస్టర్స్ ప్రత్యేక ప్రార్థన చేసి వారి విజయానికి యేసు ప్రభువు అండగా ఉంటారని ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి అండ్ అశ్వారావుపేట పాస్టర్స్, కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణకు అభ్యర్థులు సహకరించాలి




**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** స్వేచ్ఛ, న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణకు రాజకీయ పార్టీలు, పోటీ అభ్యర్థులు సహకరించాలని ఖమ్మం పార్లమెంటు నియోజక వర్గ ఎన్నికల సాధారణ పరిశీలకులు డా॥ సంజయ్ జి. కోల్టే అన్నారు. సోమవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఖమ్మం పార్లమెంటు నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ విపి గౌతమ్, పోలీస్ పరిశీలకులు చరణ్ జిత్ సింగ్, వ్యయ పరిశీలకులు అరుణ్ ప్రసాత్ కృష్ణసామి, శంకర ఆనంద్ మిశ్రాలతో కలిసి రాజకీయ పార్టీలు, పోటీ అభ్యర్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాధారణ పరిశీలకులు మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఖచ్చితంగా పాటించాలన్నారు. డబ్బు, మద్యం ప్రలోభాల నియంత్రణ కు నిఘా పెట్టినట్లు ఆయన తెలిపారు. ఇవిఎంల ప్రిపరేషన్, గుర్తుల లోడింగ్ లలో స్ట్రాంగ్ రూంలను తెరిచేటప్పుడు పోటీ చేయు అభ్యర్థులు పాల్గొనాలన్నారు. పోలింగ్ ఏజెంట్ల నియామకం చేయాలన్నారు. ఎక్కడైనా ఏ పోలింగ్ కేంద్రాల్లోనైనా ఉద్రిక్తత చోటు చేసుకుంటుందని సందేహం ఉంటే సమాచారం ఇవ్వాలన్నారు. ఓటరు హెల్ప్‌లైన్, సువిధ యాప్, ఇవిఎంఎస్ పోర్టల్ లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పోలీస్ పరిశీలకులు చరణ్ జీత్‌సింగ్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు అన్ని చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు, సమస్యలు సృష్టించే వ్యక్తులపై ప్రత్యేక దృష్టి పెడతామన్నారు. ఎఫ్ఎస్టి, ఎస్ఎస్టి టీములు క్రియాశీలకంగా పనిచేస్తాయన్నారు. రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ విపి గౌతమ్ మాట్లాడుతూ ఖమ్మం పార్లమెంటు నియోజక వర్గ పరిధిలో ఏడు అసెంబ్లీ సెగ్మెంట్ల లో 1896 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. మొత్తం 1631039 మంది ఓటర్లు ఉన్నట్లు, పోలింగ్ కేంద్రాల్లో మార్పులు ఉండవన్నారు. ఓటర్లలో కొత్తగా చేర్పులు, తొలగింపులు ఉండవన్నారు. ఓటరు ఇన్ఫర్మేషన్ స్లిప్పుల పంపిణీ ఇంటింటికి చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఓటరు ఇన్ఫర్మేషన్ స్లిప్పులు కేవలం సమాచారం కొరకు మాత్రమేనని వెంట గుర్తింపు కార్డు తప్పనిసరిగా వెంట తీసుకెళ్లాలా ఓటర్లకు అవగాహన కల్పించాలన్నారు. ఎన్నికల్లో 35 మంది అభ్యర్థులు నోటాతో కలిపి 36 అవుతున్నందున మూడు బ్యాలెట్ యూనిట్లు అవసరం అవుతాయన్నారు. అదనపు బ్యాలెట్ యూనిట్ల కొరకు ఎన్నికల సంఘాన్ని కోరినట్లు తెలిపారు. యూనిట్లు రాగానే సమాచారం ఇస్తామని మొదటి స్థాయి తనిఖీ తదుపరి ర్యాండమైజేషన్ చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. మే మూడు నుండి పోస్టల్ బ్యాలెట్ హోం ఓటింగ్ చేపట్టనున్నట్లు తెలిపారు. షెడ్యూల్ ముందస్తుగా అభ్యర్థులకు తెలపనున్నట్లు ఆయన తెలిపారు. సమావేశంలో వ్యయ పరిశీలకులు మాట్లాడుతూ ఎన్నికల ఖర్చు విషయమై ఖాతా పుస్తకాలు నిర్వహించాలన్నారు. ఎన్నికల్లో రూ. 95 లక్షలు ఖర్చు పరిమితి ఉన్నట్లు దీనికి లోబడి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి రోజు ఖర్చు వివరాలు సమర్పించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారి మురళీధర్‌రావు, జిల్లా ఉపాధి కల్పనాధికారి కె. శ్రీరాం, పార్లమెంట్ పోటీ అభ్యర్థులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఈవిఎంలపై అవగాహన ఉండాలి



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** ఎన్నికలు నిర్వహించే సిబ్బందికి ఈవిఎంలపై సంపూర్ణ అవగాహన ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డా.ప్రియాంక ఆలా అన్నారు. సోమవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో ఉన్న ఈవిఎం గోదాములను ఆమె పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల విధులు పట్ల అప్రమత్తంగా ఉండాలని, విధుల పట్ల ఎలాంటి పొరపాట్లు జరిగిన తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఈవిఎంలు, వివి ప్యాడ్ల విషయంలో ఏవైనా ఇబ్బందులు తలెత్తితే తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మధు, తహశిల్దార్ పుల్లయ్య, ఎలక్షన్ సెల్ డిప్యుటీ తహశిల్దార్ రంగ ప్రసాద్, ఎలక్షన్ సెల్ సహాయక సిబ్బంది నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## గణేశుల వెంకయ్యకు నివాళి



**ప్రజాపక్షం/ తల్లాడ :** తల్లాడ మండలం లోని నూతనకల్లు గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి, కాంగ్రెస్ పార్టీ నేత గణేశుల రవి తండ్రి వెంకయ్య ఇటీవల మృతి చెందారు. సోమవారం ఆయన దశదిశకర్మ గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ ఖమ్మం ఎంపి అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీ నారాయణ, చైర్మన్ మువ్వా విజయబాబు, మహిళా నాయకురాలు బేబి మద్దినేని స్వర్ణకుమారి హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుమారుడు గణేశుల రవిని పరామర్శించి అండగా ఉంటామని ధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన ప్రధాన నేతలు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికలకు సర్వం సిద్ధం




**-విలేకరులతో ఎన్నికల అధికారి డా.ప్రియాంక అలా**

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** జిల్లాలో పార్లమెంట్ ఎన్నికలకు సర్వం సిద్ధం అని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.ప్రియాంక అలా అన్నారు. సోమవారం ఐడిఓసిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, ఖమ్మం పార్లమెంట్ పరిధిలో 35, మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలో 23 మంది అభ్యర్థులు భరిలో ఉన్నారని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 988238 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. 1105 పోలింగ్ కేంద్రాలకు గానూ ఇప్పటి వరకు 1385 బ్యాలెట్ యూనిట్లతో పాటు వివి ప్యాడ్‌లు కేటాయించినట్లు చెప్పారు. ఇంకా 1931 యూనిట్లు కోసం ఎన్నికల సంఘానికి లేఖ పంపినట్లు చెప్పారు. జిల్లాలో మే 4 నుండి 6 వరకు హోం ఓటింగ్ ప్రక్రియ పూర్తి చేస్తామని, జిల్లాలో 85 సం. పై బడిన వారు 362 మంది ఉండగా, దివ్యాంగులు 388 మంది ఉన్నట్లు చెప్పారు. జిల్లా వ్యాప్తంగా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు 207ఉన్నాయని, అక్కడ పటిష్ట బందో బస్తు ద్వారా నిరంతర పర్యవేక్షణ జరుగుతుందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో వేణుగోపాల్, దారా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రఘురాంరెడ్డిని కలిసిన జవ్వాజి



**ప్రజాపక్షం/ మధిర :** కాంగ్రెస్ పార్టీ ఖమ్మం ఎంపి అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డి, తెలంగాణ రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జవ్వాజి ఆనందరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆనందరావు వారిని శాలువాతో సత్కరించారు. అనంతరం ఖమ్మం పార్లమెంట్ ఎన్నికలపై చర్చించి ఎంపి అభ్యర్థి రఘురాంరెడ్డి విజయమే లక్ష్యంగా ప్రతిఒక్క కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని సూచించినట్లు ఆనందరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి కర్లపూడి అప్పారావు, మధిర నియోజకవర్గ ఉపాధ్యక్షులు దోర్నాల వెంకటరవి, మండల నాయకులు ఆవుల గురుబ్రహ్మం, రావుట్ల పుల్లాచారి, జల్లేపల్లి ప్రసాద్, బాదా సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీలకు అండగా నిలుస్తా : రఘురాంరెడ్డి



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** మైనారిటీ వర్గాలకు అండగా నిలుస్తామని, అధైర్యపడొద్దని కాంగ్రెస్ లోక్ సభ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. సోమవారం ఎంఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో జరిగిన క్రిస్టియన్ మైనారిటీ అవగాహన సదస్సుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి తో కలిసి మాట్లాడుతూ.. బీజే పీ మత విద్వేషాలు రెచ్చగొడుతూ కుల రాజకీయాలు చేయడం బాధాకరమని అన్నారు. అనంతరం భారీ విజయం సాధిస్తారని పాస్టర్లు రఘురాం రెడ్డిని ఆశీర్వదించారు. కాంగ్రెస్ అభ్యర్థి రఘురాం రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుపొందాలని పాస్టర్లు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ వ్యవస్థాపకులు అలవాల కరుణాకర్, దీపక్ జాన్, డాక్టర్ శ్యాంప్రసాద్, సుదర్శన్, ప్రగతి, జాల ప్రశాంత్ కుమార్, శ్యామ్, జై జై సామెల్, గుండు, పింగళి సామేలు, ఏసుదాసు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో విద్య, మౌలిక సదుపాయాల కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, సీనియర్ నాయకులు మద్దినేని స్వర్ణకుమారి, మట్టా దయానంద్, చల్లగుళ్ళ నరసింహారావు, గాదె చెన్నకేశవరావు, కమల్ బాషా, బత్తుల భరత్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పామాయిల్, జీడిమామిడి తోటలు అగ్నికి ఆహుతి



**ప్రజాపక్షం/ములకలపల్లి:** మండల పరిధిలో గల నరసాపురం గ్రామ సమీపంలో గల గుళ్ళ వనం వద్ద ప్రమాదవశాత్తు మంటలు వ్యాపించి సుమారు ఎనిమిది ఎకరాల్లో జామాయిల్, నాలుగు ఎకరాల్లో జీడి మామిడి, మూడు ఎకరాలు పామాయిల్ తోట లు అగ్నికి ఆహుతి అవ్వడం తో సదరు రైతులు తీవ్రంగా పంట నష్టపోయ్యారు. ప్రభుత్వం ఆదుకుంటే తప్ప మరో మార్గం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విషయం తెలుసుకున్న వ్యవసాయ శాఖ ఏఈవో బానోత్ రమేష్, అయిల్ ఫ్వెడ్ ఏరియా మేనేజర్ అగ్ని ప్రమాదానికి గురైన తోటలను పరిశీలించిపై అధికారులకు నివేదిక అందజేస్తామని తెలిపారు. అదే విధంగా ఈ మంటలు వ్యాప్తించడంతో బజ్జూరి ఈశ్వరరావు తోటలో నలబై వేల రూపాయల విలువ గల పైపులు కాలిపోయ్యాయి. దీంతో రైతు తనను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

# నామ గెలుపును భుజస్కందాలపై ఎత్తుకున్న మదన్‌లాల్



**ప్రజాపక్షం/కారేపల్లి:** సింగరేణి మండంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం బిఆర్ఎస్ పార్టీ వైరా నియోజకవర్గ ఇంచార్జి మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ ఎన్నికల వైరా ఇంచార్జి ఆర్‌జెసి క్రిష్ణ నాయకత్వంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో బానోతు మదన్‌లాల్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ఎంపి అభ్యర్థి నామ నాగేశ్వరరావును భారీ మెజారిటీతో గెలిపించాలని అన్ని నియోజకవర్గాల కంటే వైరా నియోజకవర్గంలో అధి మెజార్టీ నామకి రావాలని ఖమ్మం ఎంపి గెలిపించి కెసిఆర్‌కు కానుకగా ఇవ్వాలని వైరా నియోజకవర్గంఓల నాకు వచ్చిన ఓట్ల కంటే రెట్టింపు ఓట్లు రావాలని రాక పోతే దానికి భాధ్యత నేనే వహిస్తానని అన్నారు. రెండు, మూడు వేలమందితో సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి జగన్, మాజీ జెడ్పిటిసి వీరేందర్, మాజీ రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు రమేష్, సీనియర్ నాయకులు నర్సింగ్ శ్రీనివాస్, జడల వెంకటేశ్వర్లు, దొంకెన రవీందర్, బత్తుల శ్రీనివాస్, బకావత్ లక్ష్మ ణ్, ఎంపిటిసి శంకర్, జడల వసంత, గౌస్, రామారావు, అప్పారావు, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# రఘురాంరెడ్డి గెలుపు నల్లేరు మీద నడకే..

## కాంగ్రెస్ నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి



**ప్రజాపక్షం/తిరుమలాయపాలెం :** సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ పార్లమెంట్ అభ్యర్థి ఐదుసార్లు అసెంబ్లీకి ఎన్నికైన రామసహాయం సురేందర్ రెడ్డి తనయుడు రఘురాం రెడ్డి గెలుపు నల్లేరు మీద నడకే అని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పొంగిలేటి ప్రసాద్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని కాకరవాయి పైనంపల్లి బీరోలు పిండిప్రోలు గ్రామాల్లో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రామసహాయం రఘురాం రెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పొంగులేటి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ ఐదు నెలల కాలంలో ఆరు గారంటీలో నాలుగు గారెంటీలు ఇప్పటికే అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ కి దక్కుతుందని మే 13న జరిగే పార్లమెంటు ఎన్నికల్లో రామసహాయం రఘురాం రెడ్డి గెలుపు నల్లేరు మీద నడకే అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 17 పార్లమెంటు స్థానాల్లో అత్యధిక మెజార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి రఘురాం రెడ్డిది అవుతుందని తెలిపారు. ప్రాజెక్టుల పేరుతో లక్షల కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి మళ్లీ ప్రజల ముందుకు కల్లబొళ్ళు మాటలు చెబుతూ వస్తున్న బిఆర్ఎస్ నాయకులను నమ్మొద్దని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు బెల్లం శ్రీనివాస్ జిల్లా కాంగ్రెస్ నాయకులు రామసహాయం నరేష్ రెడ్డి అరవింద రెడ్డి, గంద్ర గోపాలరావు, ఎస్ కే మల్సూర్, చెన్న కృష్ణారెడ్డి, గుండా రఘురాం రెడ్డి, కమటం లక్ష్మణ్, కట్టుకూరు శ్రీనివాస్ రెడ్డి, గూడూరు ఉపేందర్, మోరపాక నాగయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు విక్రమ్ రెడ్డి, ఎంపీపీ బోడా మంగీలాల్ నాయక్, దొడ్డ గురవయ్య, తాతా బిక్షమయ్య, చామకూరి శ్రీనివాస్, దూదిమెట్ల వెంకట్, రావూరి యాకోబు రావు, జాల కిరణ్, చామకూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# 32 కిలోల గంజాయి పట్టివేత

## -ఇద్దరు నిందితులు అరెస్టు -పరారీలో మరో ఇద్దరు



**ప్రజాపక్షం/ ఖమ్మం :** ఖమ్మం రైల్వేస్టేషన్ సమీపంలో ఇద్దరు గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తులను అదుపులోకి తీసుకుని ఎనిమిది లక్షల విలువ చేసే 32 కిలోల గంజాయిని, ఐదు వేల నగదును స్వాధీనం చేసుకున్నట్లు వన్‌టౌన్ సిఐ ఉదయ్‌కుమార్ తెలిపారు. మిషాల్, సంజయ్ సింగ్ అనే ఇద్దరు గంజాయి వ్యాపారులకు ఒడిశా రాష్ట్రం గజపతి జిల్లా బొమిక గ్రామానికి చెందిన భరత్ అలియానా, పద్మకుల అనే ఇద్దరు నిందితులు గంజాయిని అందించేందుకు వైజాగ్‌లో బయలుదేరినట్లు పోలీసులు తెలిపారు. ఎవరికి అనుమానం రాకుండా వైజాగ్‌లో బయలుదేరి ఖమ్మంలో దిగి మరో రైలు ద్వారా సికింద్రాబాద్ వెళ్లేందుకు ఖమ్మం రైల్వేస్టేషన్‌లోని రామాలయం వద్ద ఉండగా పోలీసులు అనుమానంతో తనిఖీలు చేయగా రెండు సంచుల్లో 32 కేజీల గంజాయి, ఐదు వేల నగదు ఉన్నట్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీరిపై పలు సెక్షన్ల క్రింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# కెసిఆర్‌కు ఘన స్వాగతం పలికిన బిఆర్ఎస్ నేతలు



**ప్రజాపక్షం/తిరుమలాయపాలెం :** మే 13న తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న పార్లమెంటు ఎన్నికల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపకులు కల్వకుంట్ల చంద్రశేఖర రావుకు మండల బిఆర్ఎస్ నాయకులు ఘనసాగుతం పలికారు. వరంగల్ జిల్లా నుండి ఖమ్మం జిల్లా కు వస్తున్న సందర్భంగా తిరుమలాయపాలెం మండలం మాధురిపురం స్టేజి వద్ద మండల అధ్యక్షులు బాసపోయిన వీరన్న ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు హాజరై కేసీఆర్ బస్సు యాత్రకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు వీరన్న మాట్లాడుతూ భాషబోయిన వీరన్న మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదని కేసీఆర్ హయాంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని ఆయన విమర్శించారు. మే 13న జరిగే పార్లమెంటు ఎన్నికల్లో ఖమ్మం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నామ నాగేశ్వరావు అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి నాయకులు కార్యకర్తలు శక్తివంచన లేకుండా కృషి చేయాలని ఆయన కోరారు. అనంతరం ఖమ్మంలో జరుగు కేసీఆర్ బస్సు యాత్రకు పెద్ద ఎత్తున మండల నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు భాష బోయిన రామడుగు సురేష్ రావు, మాజీ సర్పంచ్ గోడ మంచనాయక్, ఇస్లావత్ వాచా నాయక్, సోషల్ మీడియా అధ్యక్షుడు ఆర్మీ రవి, పోలేపొంగు రామచంద్ర, పాలా వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** లోక్‌సభ సాధారణ ఎన్నికలకు సంబంధించి ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గంలో అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా మైక్రో అబ్జర్వర్స్ ర్యాండమైజేషన్‌ను సాధారణ పరిశీలకులు డా॥ సంజయ్ జి. కోల్టే, ఖమ్మం పార్లమెంటు నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి,జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ లు సోమవారం చేపట్టారు. కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో మైక్రో అబ్జర్వర్స్ ర్యాండమైజేషన్ చేపట్టి 207 మంది మైక్రో అబ్జర్వర్‌లను అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా కేటాయింపు ప్రక్రియ పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్డిఎం శ్రీనివాసరెడ్డి, కలెక్టరేట్ ఏవో అరుణ, ఎన్ఐసి కో ఆర్డినేటర్ రాంప్రసాద్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి తుమ్మల క్యాంపు కార్యాలయం వద్ద ఉద్రిక్తత

## ఆటో డ్రైవర్ ఆత్మహత్యాయత్నం





**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** మంత్రి తుమ్మల నాగేశ్వరరావు క్యాంపు కార్యాలయం వద్ద సోమవారం ఉద్రిక్తత వాతావరణం చోటు చేసుకుంది. ఓ ఆటో డ్రైవర్ పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించడంతో అక్కడ ఉన్న నాయకులు ఆటో డ్రైవర్‌తో మాట్లాడి అతన్ని సముదాయించారు. వివరాల్లోకి వెళితే... ఖమ్మం నగరంలోని ఐదవ డివిజన్‌కు చెందిన తోట సైదులు ఆటో డ్రైవర్‌గా జీవిస్తున్నాడు. కాంగ్రెస్ కార్యకర్త అయిన సైదులు గతేడాది జరిగిన శాసన సభ ఎన్నికల్లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గెలుపు కోసం కృషి చేశాడు. ఈ నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఆటో యూనియన్ నాయకులు పాల్వంచ కృష్ణ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నాడనే వార్త విని మంత్రి క్యాంపు కార్యాలయంకు సైదులు చేరుకుని ఒంటిపై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్య చేసుకునేందుకు యత్నించాడు. గత 10 ఏళ్లుగా ఆటో డ్రైవర్లను పాల్వంచ కృష్ణ అనే వ్యక్తి తీవ్రంగా ఇబ్బందులు పెట్టాడని సైదులు తెలిపారు. మరల ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో చేరితే అవే ఇబ్బందులు ఎదురవుతాయని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టి సారించి పాల్వంచ కృష్ణను పార్టీలోకి చేర్చుకోవద్దంటూ వేడుకున్నాడు. అతన్ని పార్టీలో చేర్చుకుంటే మాకు ఆత్మహత్యలే శరణ్యమన్నారు. పార్టీలో చేరేందుకు మంత్రి క్యాంపు కార్యాలయంకు వచ్చిన పాల్వంచ కృష్ణ ఈ ఘటనతో వెనుతిరిగి వెళ్లిపోయాడు. ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిన సైదులును ఐదవ డివిజన్ కాంగ్రెస్ నాయకులు పల్లెబోయిన చంద్రం, మిక్కిలినేని నరేంద్ర, క్యాంపు కార్యాలయ ఇంచార్జి నిజాం తదితరులు సముదాయించి ఆత్మహత్యాయత్నాన్ని విరమింపజేశారు.

# వైరా గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో లాప్టాప్‌కు ఆర్థికసాయం



**ప్రజాపక్షం/వైరా:** గ్రేట్ విజన్ క్లబ్ వైరా అధ్యక్షురాలు వుంద్రు వరలక్ష్మి ఆధ్వర్యంలో రీజన్ చైర్‌పర్సన్ లయన్ లగడపాటి ప్రభాకర్‌రావు పుట్టినరోజు సందర్భంగా ఎంసిబి చదువుతున్న విద్యార్థి గొల్లపూడికి చెందిన చేపలమడుగు బెన్నికు లాప్టాప్‌కు లయన్స్ విద్యాట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ ఎంతోమంది పేద విద్యార్థులకు లాప్టాప్‌లు అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిఎంటి కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు, ఆర్‌సి లగడపాటి ప్రభాకర్‌రావు, తోటకూర శ్రీకాంత్, గంగవరపు కిషన్, జాలా మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# గాలి అమృతప్పకు నివాళి



**ప్రజాపక్షం/వైరా:** వైరా మండలం అష్ణగుర్తి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు గాలి అమృతప్ప ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం జరిగిన దశదిన కర్మలో పాల్గొన్న పిసిసి కార్యదర్శి కట్ల రంగారావు అమృతప్పకు నివాళి అర్పించారు. అనంతరం అమృతప్ప కుమారులైన గాలి రాజీవ్, గాలి ప్రకాష్‌ను టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు పరామర్శించి నివాళులు అర్పించిన వారిలో అష్ణగుర్తి గ్రామ మాజీ సర్పంచ్ ఇటుకల మురళి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ల సంతోష్, నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# రఘురాంరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి




**ప్రజాపక్షం/కారేపల్లి:** రానున్న లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రఘురాంరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించి రాహుల్‌గాంధిని ప్రధానమంత్రిని చేయాలని ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ కోరారు. ఈ సందర్భంగా సింగరేణి మండల కాంగ్రెస్ నాయకులకు దిశనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు పాల్గొన్నారు.

# నిజాయితీకి నిలువుటద్దం సంగబత్తుల వెంకటరెడ్డి







**- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని**
**-అశ్రునయనాల మధ్య అంత్యక్రియలు**
**-పాడే మోసిన సిపిఐ నేతలు బాగం, పోటు, ఏఐవైఎఫ్ కార్యకర్తలు**
**-కవాతుతో జనసేవా దళ్ నివాళి**






**ప్రజాపక్షం/ ఖమ్మం :** నిజాయితీకి నిలువుటద్దం సంగబత్తుల వెంకటరెడ్డి అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలిపారు. ఆయన జీవిత కాలం పేదల పక్షాన పోరాడుతూనే ఉన్నారని ఆయన సేవలు, ఆయన పోరాడిన తీరు అజరామరమన్నారు. ఆదివారం మృతి చెందిన తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, సిపిఐ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ సంగబత్తుల వెంకటరెడ్డి మృతదేహాన్ని సోమవారం సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్బంగా కూనంనేని మాట్లాడుతూ ధనిక కుటుంబంలో జన్మించిన వెంకటరెడ్డి 300 ఎకరాల భూమిని పేదలకు పంచారని, 12 ఏళ్ల చిరుప్రాయంలోనే ఎర్రజెండాను ఎత్తిన ఆయన 97 ఏళ్ల వయస్సులో తుదిశ్వాస విడిచే వరకు ఎర్ర జెండాను వీడలేదన్నారు. కమ్యూనిస్టు పార్టీ ఏ పిలుపునిచ్చినా దానిని జయప్రదం చేసేందుకు ముందు వరుసలో నిలిచేవారన్నారు. సుదీర్ఘ కాలం జైలు జీవితం గడిపిన ఆయన సర్పంచ్‌గా రికార్డు మెజార్టీతో విజయం సాధించారన్నారు. సాయుధ తెలంగాణ పోరాటంలో మూడున్నర ఏళ్లు అజ్ఞాతవాసం గడిపారన్నారు. గైగొళ్లపల్లిని కమ్యూనిస్టు కోటగా తయారు చేయంలో ఆయన మహోన్నత పాత్ర నిర్వహించారని కొనియాడారు. గైగొళ్లపల్లిలో వెంకటరెడ్డి స్వగృహం నుంచి అంతిమ యాత్ర ప్రారంభమైంది. సిపిఐ నాయకులు వెంకటరెడ్డి పాడే మోసి కృతజ్ఞతాపూర్వక నివాళి అర్పించారు. దారి పొడవునా వందలాది మంది వెంకటరెడ్డి మృతదేహాన్ని చూసి కన్నీరు కార్చారు. వెంకటరెడ్డి అమర్ హై నినాదాలతో గైగొళ్లపల్లి ప్రతిధ్వనించింది. సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సిపిఐ కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ తదితరులు సంతాప సభలో మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ వెంకటరెడ్డికి ఆరవ ప్రాణమని పార్టీతో పాటు గైగొళ్లపల్లి గ్రామాన్ని కూడా అదే రీతిలో ప్రేమించే వారన్నారు. ఈ ప్రాంత గిరిజనుల అభివృద్ధి కోసం విశేష కృషి చేశారని వారు కొనియాడారు. ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో జనసేవా దళ్ కార్యకర్తలు కవాతు నిర్వహించి వెంకటరెడ్డికి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సిద్ధినేని కర్ణకుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు తాటి వెంకటేశ్వరరావు, తోట రామాంజనేయులు, మిడికంటి వెంకటరెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ, ఏఐఎస్‌ఎఫ్ కార్యదర్శి ఇటికాల రామకృష్ణ, సిపిఐ జిల్లా సమితి సభ్యులు గుండెపోంగు మల్లేష్ , వెంపటి సురేందర్, బాబు, కూసుమంచి మండల కార్యదర్శి భూక్యా నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గెలుపు కోసం కార్యకర్తలు శ్రమించాలి




**బూత్ కమిటీ సమావేశంలో**
**సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా**

**ప్రజాపక్షం/లక్ష్మీ దేవిపల్లి:** మతోన్మాదాన్ని పెంచి పోషిస్తూ మరోసారి గద్దెనెక్కేందుకు కుట్ర చేస్తున్న బిజెపికి తెలంగాణలోను, ఉమ్మడి ఖమ్మం జిల్లాలోను స్థానం లేదని సిపిఐ జిల్లా కార్యదర్శి షేక్ సాబీర్‌పాషా అన్నారు. సిపిఐ జిల్లా కార్యాలయం, శేషగిరిభవన్ మీటింగ్ హాల్‌లో సోమవారం జరిగిన కొత్తగూడెం పట్టణ బూత్ కమిటీ సభ్యులు, బాధ్యుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ కమ్యూనిస్టు పార్టీల పొత్తును జనం ఆదరిస్తున్నారని, కాంగ్రెస్ కమ్యూనిస్టుల వైపే జిల్లా ప్రజానీకం ఉన్నారని, ఇటీవలే జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు రుజువు చేశాయని, అవే ఫలితాలు వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో పునరావృతం అవుతాయని ధీమా వ్యక్తం చేశారు. బిజెపిది ఈడి, ఐటి, కార్పొరేట్ శక్తుల బలమని ఇండియా కూటమిది ప్రజా బలమన్నారు. కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో గద్దెనెక్కితేనే పేద, బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి రఘురామిరెడ్డి గెలుపు కోసం సిపిఐ శ్రేణులు శక్తివంచన లేకుండా కృషి చేయాలని, బిజెపి, బిఆర్ఎస్ వైఫల్యాన్ని ప్రజాక్షేత్రంలో ఎండగట్టి ప్రజలను చైతన్యవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దుర్గరాసి వెంకటేశ్వర్లు, సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, గెడ్డాడు నగేష్, భూక్యా శ్రీనివాస్, రత్నకుమారి, నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, మాచర్ల శ్రీనివాస్, బోయిన విజయ్‌కుమార్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కలిసి పని చేద్దాం.. రికార్డు మెజార్టీతో గెలిపిద్దాం



**-కేసిఆర్ అబద్దాలు చెబుతుండు**
**-ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క**



**ప్రజాపక్షం/ ఖమ్మం :** పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ వామపక్షాలు కలిసి పనిచేసి కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డిని రికార్డు మెజార్టీతో గెలిపించాలని మంత్రులు, జిల్లాకు చెందిన శాసన సభ్యులు కోరారు. సోమవారం మల్లు భట్టివిక్రమార్క క్యాంపు కార్యాలయంలో అభ్యర్థి రఘురాంరెడ్డి జిల్లాకు చెందిన మంత్రులు, ఎంఎల్‌ఎలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా భట్టివిక్రమార్క మాట్లాడుతూ కేసిఆర్ అబద్దాలు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి అవగాహన లేమితో మాట్లాడటం సరైంది కాదన్నారు. భట్టి క్యాంపు కార్యాలయంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, శాసన సభ్యులు మట్టా రాగమయి, జారే ఆదినారాయణ, రాందాస్ నాయక్, పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి రఘురాంరెడ్డితో కలిసి ప్రచారం నిర్వహించాల్సిన తీరు పై చర్చించారు. విపక్షానికి ఎట్టి పరిస్థితుల్లోను తావివ్వని రీతిలో రికార్డు మెజార్టీతో విజయం సాధించాలని నిర్ణయించారు. రేపటి నుంచి ప్రచార కార్యక్రమాలు, అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, నగర అధ్యక్షులు మహ్మద్ జావిద్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం పార్లమెంటుస్థాయి జనరల్ బాడీ సమావేశాన్ని జయప్రదం చేయండి



**ప్రజాపక్షం/ఖమ్మం :** రానున్న పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా మే 2న ఎస్ఆర్ గార్డెన్‌లో జరిగే ఖమ్మం పార్లమెంటు స్థాయి జనరల్ బాడీ సమావేశానికి సిపిఐ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రానున్న పార్లమెంటు ఎన్నికల్లో సిపిఐ పాత్ర, విధివిధానాల, తదితర అంశాలపై చర్చించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, డిప్యూటీ సిఎం, ఆర్థిక, విద్యుత్ శాఖమాత్యులు మల్లు భట్టీవిక్రమార్క, వ్యవసాయ శాఖమాత్యులు తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ, గృహ, సమాచార, పౌర సంబంధాలశాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ తదితరులు పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ జనరల్ బాడీ సమావేశాన్ని సిపిఐ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూము రోషన్‌కుమార్, సిపిఐ మండల సహాయ కార్యదర్శులు జక్కుల రామారావు, ఆకెన పవన్, మండల నాయకులు బుర్రి నాగేశ్వరరావు, గుడిద కృష్ణ, యంగల పెద్ద రమేష్, బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు, బొళ్ల ప్రసాద్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## వన్యప్రాణి వేటగానిపై కేసు నమోదు

**ప్రజాపక్షం/ మధిర :** మధిర పరిధిలోని నర్సింహాపురం సెక్షన్ కాచవరం గ్రామానికి చెందిన వ్యక్తి వన్యప్రాణాలను వేటాడుతున్నాడని సమాచారంతో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఒక వ్యక్తి ఇంటిపై తనిఖీ చేసి రెండు కేజిల కనుజు మాంసాన్ని స్వాధీనం చేసుకున్నట్లు డిస్టిక్ ఫారెస్ట్ ఆఫీసర్ సిద్ధార్ధ విక్రమ్‌సింగ్ తెలిపారు. సోమవారం స్థానిక ఫారెస్ట్ రేంజ్ కార్యాలయం నందు జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాచారం గ్రామానికి చెందిన మార్తా శ్రీను అనే వ్యక్తి వలలు ఉపయోగించి భీమవరం రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో అడవి జంతువులు అక్రమంగా వేటాడుతున్నట్లు తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎస్.విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఫారెస్టు సిబ్బంది కాచారం బీట్‌లో పెట్రోలింగ్ నిర్వహించి నిందితున్ని అదుపులోకి తీసుకుని రెండు కిలోల కనుజు మాంసం, వలలను స్వాధీనం చేసుకున్నట్లు, నిందితున్ని మేజిస్ట్రేట్ హాజరుపర్చనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్ ఎస్.కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.